# పల్లెప్రగతికి... సీతక్కబాటలు!!

- ఎస్సీకాలనీప్రజలు ఇబ్బంది పడకుండ సి సి రోడ్లు,,
- డబుల్ బెడ్రూమ్ ఇండ్లచుట్టు రోడ్లనిర్మాణం,,,
- కాటాపురం ఊరిలో పకడ్బంది గా సి సి రోడ్లు,,
- ర్షా కాలం బురదలేకుండా రోడ్ల నిర్మాణాలు,,
- ఎన్నడులేనివిధంగా రూ3,,50 కొట్లు,, మరొక ఊరికి 60 లక్షలతొ సి సి పనులు
- మల్లూరుదేవస్థానండైరెక్టర్ పల్నాటి సత్యం...



9

DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 12-03-2026




# గుండాల లో సిండికేట్ల దందా...

## వైన్ షాపులో అడిగిన మందు ఉండదు...

4

- బెల్ట్ షాపుల్లో మాత్రం దొరకని మందు ఉండదు
- ఒక్కో మద్యం సీసాపై రూ.25 అదనంగా వసూలు
- రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉండాల్సిన వైన్ షాపులు
- ముందుగానే ఎనిమిది అయితే మూసివేతే
- వైన్ షాపుల నుంచి మద్యం బెల్ట్ షాపులకు తరలింపు...
- అధిక ధరలకు విక్రయం
- కొంతమంది వైన్ షాపు యజమానుల బంధువులే బెల్ట్ షాపులు నడుపుతున్నారన్న ఆరోపణలు
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు...
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ
- ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే అక్రమ మద్యం వ్యాపారం

**గుండాల,మార్చ్ 10(డిడి9 వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి అనే చెప్పుకోవాలి ముఖ్యంగా గుండాల మండలంలో మద్యం సిండికేట్ లో అక్రమ వ్యాపారం భారీ ఎత్తున జరుగుతోంది. ప్రభుత్వ వైన్ షాపుల్లో మద్యం ప్రియులు అధికంగా కొనుక్కునే మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉండవు కానీ అదే మందు బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు లభించడం గమనార్హం మద్యం సీసాపై సుమారు రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల పర్సు ఖాళీ చేస్తున్నారు.గత్యంతరం లేక బెల్ట్ షాపులో పెట్టిన ధరలకే కొనుగోలు చేయాల్సి వస్తుందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజంత ఎండకి ఎండుతూ కష్టపడిన సొమ్ము అంత మద్యానికి తగలేస్తున్నారని,వైద్యం కోసం దాచుకునే డబ్బులు కూడా తీసుకోని వెళ్లి మద్యం దుకాణాల్లో నాశనం చేస్తున్నారని మద్యం ప్రియులు కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.రోజుకు వందల సంఖ్యలో సీసాలు విక్రయమవుతున్న నేపథ్యంలో నెలకు లక్షల్లో, సంవత్సరానికి కోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారు.

## హైడ్రా బోర్డు మాయం-పార్క్ స్థలం కబ్జాకు యత్నం

- బ్లూషీట్స్‌తో ప్రహరీ ఏర్పాటు
- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ స్థానికుల డిమాండ్

12




# కల్తీ అల్లం–వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు

- ప్రమాదకర రసాయనాలతో తయారీ
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- భారీగా పదార్థాల స్వాధీనం

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ అల్లం–వెల్లుల్లి పేస్ట్ తయారీ దందా వెలుగు లోకి వచ్చింది.గడువు ముగిసిన పదార్థాలు, ప్రమాదకర రసాయనాలు ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు.

11






# గుండాల లో సిండికేట్ల దందా...

- గుండాల మండలంలో బెల్ట్ షాపుల రాజ్యం...
- నియంత్రణలో విఫలమైన అధికారులు
- వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- గుండాల లో సిండికేట్ల దందా...



**గుండాల,మార్చ్ 10(డిడి9 వార్త):**

అంతేకాకుండా నిబంధనల ప్రకారం వైన్ షాపులు రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉండాల్సి ఉన్నప్పటికీ, అత్యాశతో వైన్స్ షాపు యజమానులు షాపుల్లో ఉన్న మద్యాన్ని ముందుగానే బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని తెలుస్తోంది దీంతో అదే మద్యం బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## వైన్ షాపులో అడిగిన మందు ఉండదు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి అనే చెప్పుకోవాలి ముఖ్యంగా గుండాల మండలంలో మద్యం సిండికేట్ లో అక్రమ వ్యాపారం భారీ ఎత్తున జరుగుతోంది. ప్రభుత్వ వైన్ షాపుల్లో మద్యం ప్రియులు అధికంగా కొనుక్కునే మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉండవు కానీ అదే మందు బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు లభించడం గమనార్హం మద్యం సీసాపై సుమారు రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల పర్సు ఖాళీ చేస్తున్నారు.గత్యంతరం లేక బెల్ట్ షాపులో పెట్టిన ధరలకే కొనుగోలు చేయాల్సి వస్తుందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజంత ఎండకి ఎండుతూ కష్టపడిన సొమ్ము అంత మద్యానికి తగలేస్తున్నారని,వైద్యం కోసం దాచుకునే డబ్బులు కూడా తీసుకోని వెళ్లి మద్యం దుకాణాల్లో నాశనం చేస్తున్నారని మద్యం ప్రియులు కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.రోజుకు వందల సంఖ్యలో సీసాలు విక్రయమవుతున్న నేపథ్యంలో నెలకు లక్షల్లో, సంవత్సరానికి కోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారు.




ఇంకా కొంతమంది వైన్ షాపు యజమానుల బంధువులే స్వయంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, అదే మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారని ఆరోప ణలు ఉన్నాయి దీంతో అధికారికంగా వైన్ షాపుల్లో దొరకని మద్యం బెల్ట్ షాపుల్లో మాత్రం సులభంగా లభి స్తోందని మద్యం ప్రియులు చెబుతు న్నారు.ఈ వ్యవహారం మొత్తం ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, కొంత మంది అధికారులు ఈ అక్రమాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ అక్రమ మద్యం వ్యాపారంపై తక్షణమే దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి, మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌ను కలిసిన పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

**జనగామ మార్చి 11(డిడి 9 వార్త ) బ్యూరో**

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌ను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ మరియు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై ఆయనతో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాబోయే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ సూచించినట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో



పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

- **దోమలవాగు నుండి పంటపొలాలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**
- **ఆనందంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు.**

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు రైతులకు ఉపయోగపడేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. బూర్గంపాడు మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగు నుండి దిగువనున్న పంటపొలాలకు నీరు విడుదల చేయించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తలమానికమైన సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బూర్గంపాడు మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగును అనుసంధానిస్తూ మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముందడుగు వేస్తున్నారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో ఉన్న లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపాడు, మొరంపల్లి బంజర, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ గ్రామాల పరిధిలోని సుమారు 700-800 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా దోమలవాగు తూము ద్వారా



దిగువకు నీటిని విడుదల చేశారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పంటపొలాలకు నీరు అందడంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపించింది.రైతులకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడూ తాము కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే పాయం తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి ఆలయ భూములపై వివాదం రోజురోజుకి ముదురుతోంది

- **ప్రభుత్వమా..? దేవాదాయ శాఖదా..? లేక గురుద్వారానిదా..?**
- **ఐదు రోజులు గడుస్తున్నా పట్టిపట్టనట్టుగా వ్యవహారిస్తున్న ఆయాశాఖల అధికారులు**
- **నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిస్తున్న దేవాదయ రెవిన్యూ శాఖలు**
- **ఏది నిజమో తేల్చలేక అధికార యంత్రాంగం గందరగోళం**




**రాజేంద్రనగర్, మార్చి 11 డిసి 9వార్త**

రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 354/1లో ఉన్న రాంబాగ్ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన భూములపై వివాదం రోజురోజుకి ముదురుతోంది. కోట్లాది రూపాయలు విలువచేసే సుమారు 6000 గజాల ఆలయ భూమిపై హక్కుల వివాదం స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. దేవాదాయ శాఖకు చెందిన ఈ భూమిని సిక్ సమాజ్‌కు చెందిన కొందరు వ్యక్తులు తమదని పేర్కొంటూ బ్లూషీట్స్ ఏర్పాటు చేయడం వివాదానికి దారితీసింది. విషయం తెలిసిన స్థానిక దేవాలయాల కమిటీల సభ్యులు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంఘటన స్థలానికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.గత ఐదు రోజులుగా ఈ నిరసనలు కొనసాగుతుండటం గమనార్హం.ఈ వ్యవహారంపై ఇరువర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా చేశారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఆర్డీవో వెంకట్ రెడ్డి,తహసీల్దార్ బి. రాములు,ఇతర రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "ఈ భూమి ప్రభుత్వానికి చెందినదా, దేవాదాయ శాఖదా లేదా గురుద్వారాకు సంబంధించినదా అన్నది ప్రస్తుతం అధికారులు రికార్డులు పరిశీలిస్తూ విచారణ జరుపుతున్నారని తెలిపారు. అన్ని పాత రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదిక వచ్చిన తరువాతే నిజానిజాలు బయటపడతాయని చెప్పారు. అప్పటి వరకు ఇరువర్గాలు సామరస్యంగా, ఓపికతో ఉండాలని సూచించారు. అయితే ఆలయ భూములపై ఆక్రమణలు జరుగుతున్నాయా..? లేక రికార్డుల్లో గందరగోళమా..? అన్న అనుమానాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.నిజంగా ఈ భూమి ఎవరిది అన్నది తేలే వరకు ఉద్రిక్తత కొనసాగే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు. ఇక్కడ ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులకు దారితియకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి దగ్గరుండి పరిస్థితిని సమీక్షించారు.




# కరుణాపురం వద్ద రోడ్డు ప్రమాదం – మహిళ మృతి, భర్త గాయాలు

**జనగామ, మార్చి 11(డిడి 9వార్త )**

జనగామ జిల్లా చిల్పూర్ మండలం కరుణాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. హన్మకొండకు బైక్‌పై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన లారీ వీరిని ఢీకొట్టింది.

ఈ ఘటనలో కమలమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, గాయపడిన ఆమె భర్తను 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# రూ.20 లక్షల అంచనా వ్యయంతో కూనవరం గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల అంచనా వ్యయంతో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పాయం తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ AE సాయి తేజ, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ కుమార్, అలాగే వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, శివచరణ్, కృష్ణవంశీ, మడకం అనుష, లోకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, ఉపేందర్, శ్రీను, పోలమూరి రాజు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, త్రిమూర్తులు, పాల్వంచ శ్రీను, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# ములుగు జిల్లా ఎస్పీని కలిసిన కౌన్సిలర్ లు

**డీ డీ 9 వార్త, ములుగు:**

ములుగు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహిళా కౌన్సిలర్లు అందరిని అభినందించి సమస్యల సాధనలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి గండ్రకోట వాణి కుమార్, బై కానీ సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాల చారి, బై కానీ అనూష సాగర్ , మరియు లక్ష్మి లు ఇందులో పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించిన ఎస్ టి యు మధు సూధన్

**డీ డీ 9 వార్త, ములుగు :**

నూతనంగా ఎన్నికైన ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లను

ఎస్ టి యు రాష్ట్ర బాధ్యులు మధు సూదన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సోలం కృష్ణయ్య, జిల్లా మహిళా బాధ్యులు హైమవతి, జయశ్రీ, జీవన ప్రియ, శంకర్, హమీద్, రమేష్ పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా OHSR ట్యాంకులను శుభ్రం చేసిన.. సర్పంచ్ & ఉప సర్పంచ్ లు

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నాడు అశోక్ నగర్ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం, వాగు మల్లారం,జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గల OHRS ట్యాంకులను బ్లీచింగ్ తో శుభ్రం చేయడమైనది అలాగే ట్యాంకు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ సమస్యలను పరిష్కరించి స్థానిక ప్రజలకు పారిశుధ్యం మరియు నీటి వృధాపై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,4వ వార్డు సభ్యులు ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, ఎస్ కే ఇస్మాయిల్ పాషా, నరసింహారావు మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి

- **ఏప్రిల్‌లో సమ్మెకు పిలుపు... మార్చి 17 నుంచి ఆందోళనలు ప్రారంభం**
- **ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్**




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త):**

భూపాలపల్లి: సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నిర్మూలించాలని, అదే విధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లిలోని కొమురయ్య భవన్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 17 నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ఫలితంగా తిరిగి సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం నమోదైన ఏసీబీ కేసును సాకుగా చూపుతూ నిలిపివేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. దాదాపు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు. ప్రస్తుతం మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లలో ట్రైనింగ్‌కు సిద్ధంగా ఉన్న వారు సింగరేణి వ్యాప్తంగా సుమారు 300 మంది ఉన్నారని, వారి కుటుంబాలను యాజమాన్యం ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం, కమిటీల పేరుతో కాలయాపన చేయడం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనులు మూతపడటం, అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలు రాకపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని అన్నారు. అలాగే JMETSగా పనిచేస్తున్న వారికి ఓవర్‌మెన్ ప్రమోషన్లు కల్పించాలని, SNPC, POA, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్స్ తదితర విభాగాలలో ఖాళీలను అంతర్గత ఉద్యోగులతోనే భర్తీ చేయాలని, అన్ని క్యాడర్ స్కీములను సవరించాలని డిమాండ్ చేశారు. సాధారణ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా జరిగిన అవినీతి టెండర్లు, ఉత్పత్తి అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్లానింగ్ లోపాల వల్ల జరిగిన కోట్లాది రూపాయల నష్టంపై, నైనీ బ్లాక్ అంశంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 17న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల వద్ద ధర్నాలు, నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుంచి ప్రారంభమయ్యే "సేవ్ సింగరేణి జాతా" ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి. సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- **"పేదరికం నుండి బయటపడాలన్నా,సమాజంలో గౌరవం పొందాలన్నా చదువే ఏకైక మార్గం"..**

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండలం నకిరిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర విషయాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. విద్య ఒక్కటే మన సమస్యలన్నిటికీ పరిష్కారం చూపుతుందని, పేదరికం నుండి బయటపడాలన్నా, సమాజంలో గౌరవం పొందాలన్నా చదువే ఏకైక మార్గం అని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించాలని ఎమ్మెల్యే పాయం సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో వీర్లపల్లి రోడ్డు... ప్రమాదాల పాలు అవుతున్న ప్రజలు

- **తక్షణమే నూతన రోడ్డు నిర్మించాలని డిమాండ్...**
- **పాలకుల నిర్లక్ష్యంపై సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ విమర్శ**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21, 22 డివిజన్లలో ఉన్న వీర్లపల్లి-లక్ష్మీపురం రోడ్డును తక్షణమే నూతనంగా నిర్మించాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ డిమాండ్ చేశారు. శిథిలావస్థకు చేరిన ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ రహదారి ద్వారా మార్కండేయ కాలనీ, దుర్గానగర్, అడ్డగుంటపల్లి, లూర్దు నగర్, శాంతినగర్, గౌతమినగర్, ఎల్కలపెల్లి గేట్ ప్రాంతాల ప్రజలు ప్రయాణిస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి మరియు ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులు డ్యూటీలకు వెళ్లేందుకు ఈ రహదారిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ఆటోలు, స్కూల్ బస్సుల ద్వారా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం-గోదావరిఖని ప్రాంతాల్లో కీలకమైన ఈ రహదారిని పాలకులు నిర్లక్ష్యం చేయడం ఆశ్చర్యకరమని విమర్శించారు. ఆర్ఎఫ్‌సిఎల్ గోడ పక్కన సుమారు ఐదు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డును వెంటనే పునర్నిర్మించి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్‌లకు విజ్ఞప్తి చేశారు.







# భక్తి శ్రద్ధల మధ్య మదన పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

- **డీజే సాంగ్స్ మధ్య మహిళల నృత్యాలు... భక్తి సంద్రంగా మారిన ఆలయ పరిసరాలు**
- **మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ సాగి సంతోష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు**
- **మార్చి 18న ఆలయ వార్షికోత్సవం... గోదావరిఖని ప్రజలను ఆహ్వానించిన కమిటీ**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్‌లో గల మదన పోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మార్కండేయ కాలనీలోని హనుమాన్ టెంపుల్ వద్ద నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో మహిళలు బోనాలను తలపై మోసుకుని డీజే సాంగ్స్‌కు నృత్యాలు చేస్తూ ఆలయం వరకు ఉత్సాహంగా సాగారు. భక్తుల జైజై కారాలతో, డప్పుల నినాదాల మధ్య ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక నైవేద్యాలు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తి పరవశంతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కార్పొరేటర్లు దాసరి సాంబమూర్తి, వడ్లూరి రవి, పాతిపల్లి రవి, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... బోనాల పండుగను ప్రతి సంవత్సరం భక్తి భావంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు, ముఖ్యంగా 49వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తుల సందడితో ఆలయం పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అలాగే మార్చి 18న ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గోదావరిఖని ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రైస్ మిల్లుల్లో నిర్లక్ష్యం... కార్మికుల భద్రతపై ఆందోళనలు

- **పోల్యూషన్ నియమాలు గాలికి... గోదాముల నిల్వలపై క్లారిటీ లేదని విమర్శ**
- **స్పెషల్ విజిలెన్స్ విచారణకు ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ డిమాండ్**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో కార్మికుల భద్రత, పొల్యూషన్ నియంత్రణపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల బాయిలర్ సెక్షన్లు, యంత్రాల నిర్వహణ, కార్మికుల సేఫ్టీపై నిరంతరం పర్యవేక్షణ ఉండాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైస్ మిల్లుల నుంచి వెలువడే పొగ, మురుగునీరు వంటి కాలుష్య అంశాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన బాయిలర్ ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తమ బాధ్యతలను విస్మరించారని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత ఎంత ప్రభుత్వానికి తిరిగి ఇచ్చారు, ఎంత నిల్వలో ఉందనే విషయాలపై కూడా స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు. పౌర సరఫరాల శాఖ ప్రత్యేక చొరవ చూపి రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కార్మికుల భద్రత, కాలుష్య నియంత్రణ, పని పరిస్థితులపై సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని కొన్ని గోదాములపై కూడా సరైన వివరాలు లేకపోవడం, గోదాముల యజమానులు, సామర్థ్యం, పర్యవేక్షణ అధికారులు వంటి వివరాలను నోటీసు బోర్డులపై ప్రదర్శించకపోవడం నియమ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అలాగే గోదాముల్లో పనిచేస్తున్న వలస హమాలీ కార్మికుల భద్రతపై ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. గోదాములు, రైస్ మిల్లుల వద్ద యజమాని వివరాలు, పర్యవేక్షణ అధికారులు, సేఫ్టీ నంబర్లు, ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ వంటి అత్యవసర ఫోన్ నంబర్లు తప్పనిసరిగా నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని ఆయన సూచించారు. జిల్లా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రైస్ మిల్లులు, గోదాములపై సమగ్ర తనిఖీలు చేపట్టి కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐటీయూసీ తరపున కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

# వాడబలిజ సేవా సంఘం సమావేశంలో ఐక్యతకు పిలుపు

**వాజేడు మార్చ్ 11 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం కోరకల్ గ్రామంలో బుధవారం వాడబలిజ సేవా సంఘం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ వాడబలిజ సమాజం సభ్యత్వాన్ని ముందుగా తీసుకుని, తర్వాత లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యా రంగంలో వాడబలిజ సమాజం ఇంకా వెనుకబడి ఉందని, యువత విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా తమ కులానికి చెందిన చిరు ఉద్యోగి పానేం సురేష్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొల్లె ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు బొల్లె దినర్జన్, జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి, మండల అధ్యక్షులు గారా నాగార్జున, మండల యూత్ నాయకులు గౌరారపు సర్వేశ్వరరావు, బొల్లె కృష్ణార్జునరావు, కొప్పుల రఘుపతి, సాంబశివరావు, మండల కోశాధికారి సురేష్, మండల ఉపాధ్యక్షులు తుసూర్ రఘు బాబు తదితర మండల, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ – బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం ప్రాంతంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఒలింపియాడ్ INTSO పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు.

ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఒలింపియాడ్ సెకండ్ లెవెల్ జిల్లా గ్రాండ్ ప్రైజ్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. ఉజ్వల్ ధీరన్ ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా, 9వ తరగతి చదువుతున్న మహమ్మద్ ఆది ఫస్ట్ ప్రైజ్‌గా ట్యాబ్‌ను గెలుచుకున్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని పోటీలలో ముందంజలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం జయప్రకాష్, ప్రిన్సిపల్ ఎమ్.డి. షాహిన్, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ డీన్, భాస్కర్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య, కొరసా ఆనంద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారులు స్పందించాలి

**DD9 వార్త ప్రతినిధి మార్చి 11**

దుమ్ముగూడెం ఈరోజు స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజమ్మ మాట్లాడుతూ వారం రోజులుగా నీరు ట్యాంకులోకి ఎక్కటం లేదని దీనికి కారణం మోటార్ కి త్రి ఫేస్ కరెంటు కావాల్సి ఉంది. విద్యుత్ అధికారులను అడిగితే ట్రాన్స్ఫార్మర్ లో త్రీఫేస్ కరెంటు ఉందని చెప్తున్నారు. కానీ అక్కడ పరిశీలన చేస్తే సింగిల్ ఫేస్ కరెంటు మాత్రమే వస్తుంది. దీని వలన మోటార్ నడవక మంచినీటి ఇబ్బంది ఏర్పడుతుందని రాజమ్మ అన్నారు. అలాగే పంచాయతీ నుంచి మూడు నెలల క్రితం కరెంటు పోల్స్ కావాలని తీర్మానం చేసిన ఇంతవరకు అధికారుల స్పందించలేదని విమర్శించారు. లక్ష్మీనగరం బ్యాంకు దగ్గర, దుమ్ముగూడెంలో కరెంట్ పోల్స్ వంగిపోయి ఉన్నాయని వాటిని మార్చమని అడిగినా ఇంత వరకు స్పందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు , పార్టీ మండల కమిటీ సభ్యులు md బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రాంబాబు, వీరేందర్ రెడ్డి, శ్రీ కాకులపు గౌరీ, అశోక్ పాల్గొన్నారు.



## నాయకపోడు కులదైవం శ్రీ రాయి పాపయ్య అనమాల కన్నయ్య పండుగ

గుండాల,మార్చి11(డిడి 9 వార్తలు): ఆదివాసీ సమాజంలో ఇలవేల్పుల జాతరలు అత్యంత పురాతనమైనవి. ప్రతీ ఏడాది మాఘ పున్నమి తర్వాత వారి యొక్క కులదైవం పండుగలను, జాతరలను సాంప్రదాయ పద్ధతిలో ఆదివాసీలు జరుపుకుంటారు. ఆదివాసీ సమాజంలో జాతరల వ్యవస్థ అతి ప్రాచీనమైనది. మండల కేంద్రంలో ఆదివాసీ నాయకపోడు కుల దైవం శ్రీ రాయి పాపయ్య అనమాల కన్నయ్య జాతరను ప్రతీ ఏటాలాగే ఈ సంవత్సరం కూడా బుధవారం జాతర నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ జాతర గత వంద ఏళ్లుగా తమ తాత, ముత్తాతల నుండి ఆనవాయితీగా వస్తుందని, తమ కుల దైవమైన శ్రీ రాయి పాపయ్య అనమాల కన్నయ్యలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర బుధవారం ప్రారంభమై శుక్రవారంతో ముగుస్తుందని వారు తెలిపారు. బుధవారం గర్భగుడిలో మండ మెలిగిన అనంతరం సాయంత్రం ఆదివాసీ నాయకపోడు ఆడబిడ్డ అయిన లక్ష్మీ దేవరను తమ కులస్తులైన ప్రతీ ఒక్క ఇంటికి తీసుకువెళ్లి ఇళ్లల్లో తొక్కిడి చేసి, తమ ఆడబిడ్డ అయిన లక్ష్మీ దేవరకు చీరేసారెలను భక్తి శ్రద్ధలతో సమర్పించారు. గురువారం వారి కుల దైవాన్ని గుట్ట నుండి తీసుకువచ్చి గంగా స్నానానికి వెళ్లి, వచ్చే క్రమంలో గుండాల పురవీధుల గుండా డోలి చప్పులతో, ఆదివాసీ నృత్యాలతో, వడ్డెల పునకాలతో అంగరంగ వైభవంగా గర్భగుడికి చేర్చుతారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులను చెల్లించుకోవాలని జాతర నిర్వాహణ కమిటీ తెలియజేశారు. జాతర నిర్వాహణ కమిటీ మండల ఆదివాసీ నాయకపోడు కుల సంఘం అధ్యక్షులు చేబోతు రంజిత్ కుమార్, చేబోతు రవి, చేబోతు రాజు, చేబోతు రాజబాబు, చేబోతు రమేష్, దబ్బ దేవేందర్, దబ్బ గిరిబాబు, దబ్బ శోభన్ బాబు,సింగం కుమార్, గోవింద నరసింహారావు, పొండ్ర నగేష్, దేవిరెడ్డి వీరకుమార్, దేవిరెడ్డి సీతారాములు, మేకల సమ్మయ్య, మేకల రమేష్, పొండ్ర సాయి, గోవింద బుజ్జిబాబు పాల్గొన్నారు.



## నెల్లుట్ల జడ్‌పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

జనగామ మార్చి 11(డిడి 9వార్త ) బ్యూరో

లింగాల ఘనపూర్ మండలం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నెల్లుట్లలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో గురువుల పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆత్మవిశ్వాసంతో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కుర్రెముల లతతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణిలో బొగ్గు నాణ్యత పెంపుపై రీజియన్ స్థాయి సమీక్ష

- థర్డ్ పార్టీ శాంప్లింగ్ ప్రమాణాలు, పని విధానంపైరామగుండం–బెల్లంపల్లి రీజియన్ సమావేశం



పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త): సింగరేణి సంస్థలో బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచే దిశగా థర్డ్ పార్టీ శాంప్లింగ్ సంస్థల పని విధానం, శాంపిల్ సేకరణ విధానంపై రామగుండం మరియు బెల్లంపల్లి రీజియన్ స్థాయి సమీక్షా సమావేశం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని సమావేశ హాల్‌లో నిర్వహించారు.

ఈ సమావేశానికి రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ డాక్టర్ సుజోయ్ మజుందార్ అధ్యక్షత వహించగా, బెల్లంపల్లి రీజియన్ జీఎం వీరభద్ర రావు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వివిధ ఏరియాల వారీగా పనిచేస్తున్న థర్డ్ పార్టీ కంపెనీల పని తీరు, శాంప్లింగ్ వివరాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా బొగ్గు నాణ్యతను కాపాడే విషయంలో పాటించాల్సిన ప్రమాణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. శాంపిల్ సేకరణలో పారదర్శకత, నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలు కూడా కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే థర్డ్ పార్టీ ఏజెన్సీల ఉద్యోగులకు బ్యాంకుల ద్వారా జీతభత్యాలు చెల్లించడం వంటి అంశాలపై కూడా వివరాలు తెలుసుకుని తగు సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం మరియు బెల్లంపల్లి రీజియన్‌కు చెందిన అన్ని ఏరియాల క్వాలిటీ మేనేజర్లు, అనలైటికల్ ల్యాబ్ ఇంచార్జ్‌లు, IGI, కోటక్స్, QSS, QACA, QCI సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. బొగ్గు నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను కూడా కచ్చితంగా పాటిస్తూ పని చేస్తామని వారు తెలిపారు.

## ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



డీ డీ 9 వార్త, ములుగు : ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్ట్రైనర్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## కార్పొరేట్ స్థాయిలో చల్వాయి జెడ్పీ హైస్కూల్ వార్షికోత్సవం

గోవిందరావుపేట, మార్చి 11( డిడి 9వార్త)



చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మల్లారెడ్డి పాఠశాల సాధించిన విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర విద్యా ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం కాలంలో ప్రారంభమైన ఈ పాఠశాల ప్రస్తుతం 165 మంది విద్యార్థులతో మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా ఎదిగిందని తెలిపారు. ఇప్పటివరకు పాఠశాల నుండి 46 ఎస్ ఎస్ సి బ్యాచ్‌లు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో పాఠశాలకు చెందిన విద్యార్థిని దూదల కారుణ్య 600 మార్కులకు 577 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండో స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చిందని తెలిపారు. అదేవిధంగా పదనాలుగు మంది విద్యార్థులు ఐదు వందల కు పైగా మార్కులు సాధించగా, పలువురు విద్యార్థులు బాసర ఐఐఐటీలో సీట్లు పొందారని వివరించారు. విద్యార్థులకు ఆధునిక విద్య అందించేందుకు ప్రభుత్వ సహకారంతో ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల గదుల్లో తొంభై ఇంచుల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి డిజిటల్ బోధన అందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏ ఐ) పై ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 'మన ఊరు - మన బడి' పథకంలో భాగంగా సుమారు 37 లక్షల రూపాయలతో తరగతి గదులు, డైనింగ్ హాల్ నిర్మించారు. దాతలు మరియు ఎన్ఆర్ఐల సహకారంతో 5జీ నెట్‌వర్క్, వాటర్ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా డీఈవో సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ చల్వాయి పాఠశాల వార్షికోత్సవం కార్పొరేట్ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం నిబద్ధతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సూరపనేని నాగేశ్వరరావు దాదాపు 800 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చాగర్ల ఐలయ్య నిర్మించిన పాఠశాల కళావేదికను డీఈవో సిద్ధార్థ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతలు, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ కన్వీనర్, దాతలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, స్థానిక ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయ బృందం, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవం కన్నుల పండుగగా నిలిచిందని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలి.
- నర్సరీలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**డీ డీ 9 వార్త, ములుగు :**

ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని, నర్సరీ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ, హౌసింగ్ పి డి లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం, మంగపేట, ఏటూరు నాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై తాడ్వాయి, గోవిందరావు పేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేరు వేరు గా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్లాబ్ లెవెల్ పూర్తయిన ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండేలా నర్సరీలలో మొక్కలను పెంచాలని, మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ నెల 12వ తేదీ గురువారం రోజు ఇంచేర్ల ఏం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా ప్రతినిధులకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కార్యదర్శులు సమాచారం అందించి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. 99 రోజుల ప్రణాళిక పై శాఖల వారిగా పిపిటి ప్రజెంటేషన్ ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల పాత్ర పై కూలకుశంగా వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈలు, ఏ ఈ లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ సెక్రటరీలు, ఈ డి ఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాల పంచాయితీలో దర్శనమిస్తున్న కోనో కార్పోరేస్ చెట్లు

- నిర్లక్ష్యమా మనకెందుకులే
- అనుకుంటున్నారా......

పట్టించుకోని పంచాయతీ అధికారులు..

**మార్చి 11 డిడి 9 వార్తప్రతినిధి దుమ్మగూడెం.**

దుమ్ముగూడెం మండలంలో గల పర్ణశాల పంచాయతీలో కోనో కార్పోరస్ మొక్కలు దర్శనమిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కోనో కార్పోరేస్ మొక్కలు నాటడం జరిగింది. కానీ ఆరోగ్యానికి హాని కలిగించే కోనో కార్పొరేస్ మొక్కల తొలగించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మొక్కల నుండి పొంచి ఉన్న హానిని ముందస్తుగా గుర్తించకపోవడం వలన హరితహారం కార్యక్రమంలో ఎటా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈ మొక్కలు నాటడంతో పెరిగి పెద్దఅయినవి. కానీ ఈ మొక్కల వలన ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో కోనో కార్పోరేస్ మొక్కలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల్లో ఈ మొక్కలను తొలగించే ప్రక్రియ చేపట్టి ఈ మొక్కలను పూర్తిగా తొలగించినారు. గ్రామాలతోపాటు మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లో డివైడర్ల మధ్యలో రోడ్డుకు ఇరువైపులా ఉండే మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా తొలగించడం జరిగింది. చూడడానికి పచ్చగా అందమైన ఆకారంలో పెరిగే ఈ మొక్కల పుప్పొడితో మానవాళికి శ్వాసకోశ వ్యాధులు వస్తాయని నిర్ధారించారు ఈ మొక్కల వలన ఉపయోగం దేవుడు ఎరువు గాని ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిసి వెంటనే ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోనో కార్పొరేస్ మొక్కలను తొలగించడం జరిగింది. కానీ పర్ణశాల పంచాయితీలో మాత్రం నేటికీ కోనో కార్పొరేస్

మొక్కలు దర్శనం ఇవ్వడంతో ఇది పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా లేదా



మనకెందుకులే అనుకుంటున్నారా అని ఇక్కడ ప్రజలు భావిస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే వాటిని తొలగించవలసిందిగా కోరుతున్నారు.

# ఘనంగా ములుగు జిల్లా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు :**

తేదీ 11.03.2026 టీఎన్జీవోస్ భవనం నాంపల్లి, హైదరాబాదు నందు ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మరియు టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. హుసేని (ముజీబ్) చేతుల మీదుగా ములుగు జిల్లా 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని త్వరలోనే టీఎన్జీవోస్ 80 వసంతాల కార్యక్రమం పెద్ద ఎత్తున హైదరాబాదులో సీఎం గారు ముఖ్యఅతిథిగా నిర్వహిస్తామని మంచి ఫిట్మెంట్ తో పిఆర్సినీ పొందుతామని తెలిపారు. ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరుపుతూనే



ఇప్పటివరకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు.

అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ గారు మాట్లాడుతూ ఉద్యోగుల ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ములుగు జిల్లా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లు మరియు పిఆర్సి ని సాధించాలని 317 బాధితులను ఉపశమనం కలిగించాలని ఈహెచ్ఎస్ పథకం అమలకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ గారు అతిథులుగా పాల్గొన్నారు. ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య అసోసియేట్ అధ్యక్షులు వి ఉదయ్ కుమార్ రెడ్డి కోశాధికారి అంబి కుమారస్వామి వైస్ ప్రెసిడెంట్ s, ప్రదీప్, సరిత, మహేందర్, శ్రీవాణి, జిసింత కవిత రమాదేవి అనూష, అశోక్, అనిల్, నరేష్, హరికృష్ణ, హరిప్రసాద్, రంజిత్, రాంగోపాల్, హేమంత్, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గుగులోతు రమేష్, శ్రీకాంత్, మహేందర్, పూర్ణ చందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఓంకారు శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- ఎం సి పి ఐ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రన్న



**డీ డీ 9 వార్త, ములుగు :**

అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎం సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రన్న పిలుపునిచ్చారు. 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు జరుగు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను ఏడాది కాలం పాటు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 17 2026 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే అంశంపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కోణంనేని సాంబశివరావు తదితరులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.



# రైల్వే పట్టాలపై వ్యక్తి మృతి... గోదావరిఖనిలో విషాదం

- బాపూజీనగర్‌కు చెందిన కూలీ మహేబూబ్ మృతి...
  ప్రమాదవశాత్తు ఘటనగా అనుమానం
- వన్ టౌన్ పోలీసుల దర్యాప్తు

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 11 (డిడి9 వార్త):**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే పట్టాలపై వ్యక్తి మృతిచెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ మహేబూబ్ (45) అనే వ్యక్తి రైల్వే పట్టాలపై మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ మహేబూబ్ కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఆయనకు సుమారు 22 సంవత్సరాల క్రితం వివాహం కాగా, కుటుంబ సమస్యల కారణంగా గత 15 సంవత్సరాలుగా తన కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. మార్చి 10 రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నిద్రలో లేచి మూత్ర విసర్జన కోసం ఇంటి సమీపంలోని రైల్వే పట్టాల వైపు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మార్చి 11 ఉదయం సుమారు 8 గంటల సమయంలో మృతుని తల్లి మహ్మద్ ఫాతిమాకు వారి బంధువు మహ్మద్ సల్మాన్ ద్వారా గాంధీగిరి వార్తలో వచ్చిన సమాచారం ఆధారంగా మహేబూబ్ రైల్వే పట్టాలపై మృతిచెందినట్లు తెలిసింది. దీనితో కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చూడగా, అక్కడ ఉన్న మృతదేహం తన కుమారుడిదేనని మహ్మద్ ఫాతిమా గుర్తించారు. తన కుమారుడు నిద్ర మబ్బులో మూత్ర విసర్జన కోసం వెళ్లి ప్రమాదవశాత్తు రైల్వే పట్టాలపై పడి మృతి చెందినట్లు భావిస్తున్నామని, ఈ ఘటనపై ఎలాంటి అనుమానం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై మనోహర్ తెలిపారు.

# రామ్‌పురం గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

- **గిరిజనులకు ఉచిత మీటర్లు : డిఈ పురుషోత్తం**

**వాజేడు, మార్చి 11 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోని రామ్‌పురం గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం గ్రామంలో కొత్తగా 25 కెవిఎ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) జె. పురుషోత్తం మాట్లాడుతూ వాజేడు మండలంలోని అన్ని గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అలాగే ప్రధానమంత్రి దర్తీ అభియాన్ యోజన (PMDA JGUA) పథకం ద్వారా వాజేడు, వెంకటాపురం మండలాల్లోని గిరిజన గ్రామాలలో మీటర్లు లేని కుటుంబాలకు ఉచితంగా మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వైర్లు గుంజి సర్వీస్ వైర్‌తో పాటు మీటర్లను బిగిస్తున్నామని వెల్లడించారు.

ఈ సందర్భంగా పేరూరు గ్రామ సర్పంచ్ గొద్దే శరత్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను డిఈ పురుషోత్తం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్వెంకటాపురం విద్యుత్ శాఖ ఏడిఈ బి. ఉమరావు, ఏఈ ఎండీ. హర్షద్, ఏఎల్ఎం రమేష్, సర్పంచ్ గొడ్డే శరత్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని సన్మానించిన దుమ్ముగూడెం మండల రైతులు

**దుమ్ముగూడెం,మార్చ్ 11,(డిడి9 వార్త)**

ఈరోజు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని సన్మానించిన దుమ్ముగూడెం మండల రైతులు. వివరాల్లోకి వెళ్తే తాలిపేరు కుడి కాలువ ఆయుకట్ట కట్ట రైతులు కాలవ నీళ్లను ఆధారంగా చేసుకుని దాల్వా పంట సాగు చేస్తున్నారు. అయితే గత పది రోజుల క్రితం తాలిపేరు ప్రాజెక్టు అధికారులు కుడి కాలువ నీళ్లను ఆపివేయడం జరిగింది. దీని కారణంగా దాల్వా పంట ఎండిపోతుందని మాజీ తాలిపేరు ప్రాజెక్ట్ చైర్మన్ సాగి శ్రీనివాసరాజు మరియు ముక్కెర శ్రీనివాసరావు శ్రీధర్ మరియు కాంగ్రెస్ నాయకులు తెల్లం హరికృష్ణ స్వామి స్థానిక ఎమ్మెల్యే ని కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు తాలిపేరు ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి వెంటనే నీరు విడుదల చేయించారు. దీంట్లో మండలంలో ఉన్న అయకట్ట రైతులు ఈరోజు ఎమ్మెల్యేని సన్మానించి అభినందన తెలిపారు

# 99 రోజుల ప్రణాళికతో నెల్లుట్లలో పరిశుభ్రత పనులు ప్రారంభం

**జనగామ మార్చి 11(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో లింగాలఘనపూర్ రోడ్డులో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను జేసీబీ యంత్రాలతో తొలగించే పనులు చేపట్టారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సర్పంచ్ తెలిపారు. ప్రజలు కూడా పరిశుభ్రతకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డ్ మెంబర్లు వంగ సతీష్, బడారి మమత అశోక్, గొరిగే సందీప్, తాండ్ర భరత్, జీడికల్ డైరెక్టర్ తుపాకుల వెంకటేష్, కుర్రేముల రమేష్ గౌడ్, శివరాత్రి ఎల్లయ్య, మారబోయిన సత్తిష్, వేణు, గొరిగే మధు, జిగురు ఉపలయ్య, చిట్ల తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## కోకాపేట్ క్రషర్లపై బిఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం

- **అన్ని అనుమతులతోనే కార్యకలాపాలు**
- **ప్రభుత్వ ప్రజా పాలన చూసి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ విమర్శలు**
- **బిఆర్ఎస్ ఆరోపణలు ఖండించిన**
- **జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**రాజేంద్రనగర్ మార్చి 11 డిడి 9వార్త**

గండిపేట్ మండలం కోకాపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమంగా కంకర క్రషర్లు నడుపుతున్నారంటూ ముఖ్యమంత్రి మేనల్లుడిపై బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,ఇతర నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు చేసిన ఆరోపణలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.

కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ అన్ని ప్రభుత్వ అనుమతులతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నదని స్పష్టం చేశారు. కోకాపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని, కంకర క్రషర్లు నడుపుతున్నారనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రజా పాలన చూసి జీర్ణించుకోలేక

రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.తమపై చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హెచ్చరించారు. అలాగే కోకాపేట్ నియోపోలిస్ ప్రాంతంలో జరుగుతున్న కార్యకలాపాలు చట్టబద్ధంగానే ఉన్నాయని ఆయన మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# హైడ్రా బోర్డు మాయంపార్క్ స్థలం కబ్జాకు యత్నం

- **బ్లూషీట్స్‌తో ప్రహరీ ఏర్పాటు**
- **కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ స్థానికుల డిమాండ్**

**రాజేంద్రనగర్ మార్చి 11 డిడి9 వార్త**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం హౌసింగ్ సొసైటీ కాలనీలో సుమారు రూ.6 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని భూకబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఆ స్థలంలో ఏర్పాటు చేసిన హైడ్రా బోర్డును తొలగించి బ్లూషీట్స్‌తో తాత్కాలిక ప్రహరీ ఏర్పాటు చేసి కబ్జాకు యత్నించినట్లు వారు పేర్కొన్నారు. స్థానికుల వివరాల ప్రకారం.గతంలో కూడా ఇదే పార్క్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించగా అధికారులు జోక్యం చేసుకుని కబ్జా చేసిన ప్రహరీని కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ స్థలమని హైడ్రా అధికారులు అక్కడ బోర్డు సైతం ఏర్పాటు చేసి, ప్రహరీ కూడా నిర్మించారని అన్నారు.అయితే ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు హైడ్రా బోర్డును పూర్తిగా తొలగించి, బ్లూషీట్స్‌తో ప్రహరీ ఏర్పాటు చేసి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి హైడ్రా అధికారులు వెంటనే స్పందించి పార్క్ స్థలాన్ని రక్షించడంతో పాటు కబ్జాకు ప్రయత్నించిన వారిపై పటిష్ఠ చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.





# పల్లె ప్రగతికి... సీతక్క బాటలు!!

- **ఎస్సీకాలనీప్రజలు ఇబ్బంది పడకుండ సి సి రోడ్లు,,**
- **డబుల్ బెడ్రూమ్ ఇండ్లచుట్టు రోడ్లనిర్మాణం,,,**
- **కాటాపురం ఊరిలో పకడ్బంది గా సి సి రోడ్డు,,**
- **వర్షా కాలం బురదలేకుండా రోడ్ల నిర్మాణాలు,,**
- **ఎన్నడులేనివిధంగా రూ3,,50 కొట్లు,, మరొక ఊరికి 60 లక్షలతొ సి సి పనులు**
- **మల్లూరుదేవస్థానండైరెక్టర్ పల్నాటి సత్యం,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త మార్చి 11**

ఏజెన్సీలోని పల్లెప్రగతికి బాటలు వేస్తున్నారు, ఇందుకు గాను కోట్లాది రూపాయలను మంజూరిచేస్తున్నారు మండ లంలోని కాటాపురంలొ ఎస్సీకా లనీలొ గతంలొ రోడ్లులేక బురద,,వర్షం నీరంతా నిలిచి ఇబ్బందులు పడేది,ఎన్నాళ్లకెన్నాళ్లకు ఎస్సీకాలనికి ప్రగతికళలు వచ్చాయని కాలని వాసులు మురిసిపోతున్నారు ఈకాలనిలొ 10బిట్లు సి సి రోడ్లనిర్మాణం చేస్తున్నారు వారంరోజులుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి కాటాపురం ఊరిలొ క్రాస్ నుంచి పాతబస్టాండు దాక సి సి రోడ్డు నిర్మాణం, రైతులు,,వ్యవసాయకూలీలు, నిత్యంనడుస్తున్న ప్రదానరోడ్డిది, దీని నిర్మాణంతొ ఇబ్బందులు తొలగాయని అన్నవర్గాల ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు,,,మరొక ఎస్సీకాలనికి వర్షాకాలం ఆవాడంతా చిన్నగుంట ఉండేది అలాంటిది మంత్రిచొరవతొ మొత్తానికే సి సి రోడ్డువేశారు,,ఈకాలనీ నుంచి ముస్లీం వాడంతా,,కచ్చీరుబొంద నుంచి పులిరాజయ్య మూలదాక మరొక సి సి రోడ్డును వేశారు ఈ వాడ ప్రజలకు చిరకాల కళనెరవేరింది,,

**ప్రజల ఇబ్బందులు తీర్చడ మె సీతక్క లక్ష్యం,,!!**

పేదప్రజల ఇబ్బందులు తీర్చడమె సీతక్కలక్షమని మల్లూరుదేవస్థానం డైరెక్టర్ పల్నాటిసత్యం అన్నారు ''డిడి9వార్త ప్రతినిధి"తొ మాట్లాడుతు పల్లెల ప్రగ తికి మంత్రి సీతక్క ఎన లేని సేవలం దిస్తుందన్నా రు అదే వి ధంగా పనులు కూడా చేపి స్తుందని తెలిపారు ప్రతినా యకుడిని,,ప్రతీకార్యకర్తను దృష్టిలొ పెట్టుకుని కాంగ్రేసును ప్రజల్లొ బలోపితం చేస్తు మాటతప్పని మడిమె తిప్పని విధంగా అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు, గ్రామా లలొ మొదటి ప్రాద న్యగా రోడ్లు చక్కది ద్దారని ప్రజలకు ప్రతిగ్రామంలొ వెలుగులు వచ్చెవిధంగా కోట్లువె చ్చించారనన్నారు, ఈగ్రా మంతొ పాటు పక్కనగల మూడు గ్రామాలకు రోడ్లను మంజు రిచేశారని సూచించారన్నారు గ్రామంలొ రోడ్లు తళతళమెరిసె విధంగా చేయించడం లక్షంగా పెట్టుకున్నారన్నారు,,

***ఆలయం అభివృద్ధికి రక్షన గా ప్రహరీగోడలు,,!!**

గ్రామాలలొ ప్రజలు పూజి స్తున్న దేవతలు,,దేవు ళ్లు,,మసీదులు చుట్టు రక్షణ కవచంగా ప్రహరీగోడలు నిర్మాణాలకు నిధులను మంజూరిచేశారు, లక్షలాదిరూపాయలను మంజూరిచేసి ఎక్కడలేనివిధంగా పనులుచేపట్టారు అన్నివర్గాల ప్రజలకు అతీతంగా పనులు చేయించారు ఏ మండలంలొ ఏ గ్రామంలొ చేయని అభివృద్ధిపనులు ఈ ఏరియాపరిది గ్రామాలలొ చేపట్టిప్రజల మన్ననలు పొందారని తెలిపారు,

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అధికార పార్టీ కాదు

- **కోర్టే బుద్ధి చెబుతుంది -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**
- **స్పీకర్,ఫిరాయింపు ఎమ్మెల్యేలపై క్లీన్ చిట్ ఇవ్వడం వారిని ప్రోత్సహించినట్టే**



**పాలకుర్తి మార్చి 10(డిడి 9 వార్త)**

పాలకుర్తిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడుతూ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై క్లీన్ చిట్ ఇవ్వడం ఫిరాయింపులను ప్రోత్సహించినట్టే అవుతుంది ప్రజల నమ్మకంతో గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీని విడిచిపెట్టి అధికార పార్టీలో చేరడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఇలాంటి ఫిరాయింపులు ప్రజల విశ్వాసానికి ద్రోహమని తీవ్రంగా విమర్శించారు కడియం శ్రీహరి,కి దానం నాగేందర్ కు, దమ్ముంటే రాజీనామా చేయాలి కాలయాపన చేయడంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది స్పీకర్ కేవలం ఇచ్చింది తీర్పు కాదు, అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఖూనీ చెయ్యడమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్, మాట్లాడే విధానం విచిత్రం వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తన కూతురు కావ్యకు మద్దతుగా ప్రచారం చేసిన కడియం శ్రీహరి, కాంగ్రెస్ కాదు అంటే నవ్వొస్తుంది ఏది ఏమైనా ఫిరైయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ద్వారా వారికి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు



# పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందు

- **ఆత్మీయత,సోదరభావం, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని అన్నారు**

**మణుగూరు. మార్చి 11**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. పినపాక మాజీ శాసనసభ్యులు భద్రాద్రి జిల్లా BRS పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం నాడు మణుగూరు మండలం పి వి కాలనీ ఏరియా లోని బొంబాయి కాలనీ మసీదు నందు.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా TBGKS కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు వుకంటి ప్రభాకర్ గారు ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సహోదరులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మణుగూరు మండల BRS పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పవిత్ర రమజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఎండల తీవ్రత బాగా ఉన్నందున ముస్లిం సోదర సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా TBGKS కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ పాల్గొన్నారు. ఇంకా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు మరియు సింగరేణి కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల గ్రామాలకు కంటి వెలుగు భూక్య జంపన్న సేవా కార్యక్రమం

- **తాడ్వాయిలో 26వ విడత మెగా కంటి వైద్య శిబిరం – సేవా కార్యక్రమాలకు ప్రజల ప్రశంసలు**



**గోవిందరావుపేట,మార్చి 11( డి డి 9 వార్త )**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో తాడ్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం 26వ విడత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి తాడ్వాయి మండలంతో పాటు పరిసర మారుమూల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు.

శిబిరంలో నిపుణులైన వైద్యులు ప్రజలకు కంటి సంబంధిత పలు పరీక్షలు నిర్వహించి కంటి చూపు తగ్గడం, కంటి అలర్జీలు, ముత్యబిందు వంటి సమస్యలను గుర్తించారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను ప్రత్యేక బస్సులో హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేయడం విశేషం. ఉచితంగా పరీక్షలు, మందులు అందించడం ద్వారా పేద మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని స్థానికులు తెలిపారు.

గ్రామాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని భూక్య జంపన్న స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు తోడుగా నిలుస్తున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు వరుసగా 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ఆయన సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఖరీదైన చికిత్సలు చేయించుకోలేని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, మందులు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన తాడ్వాయి గ్రామ సర్పంచ్ గంట ప్రవళిక-గున్ను గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ భూక్య జంపన్న సేవా కార్యక్రమాలను అభినందించారు.



## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ బానోతు కొండా దంపతులకు ఘన సన్మానం

**బోనకల్,మార్చి11,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండా దంపతులను స్థానిక చర్చ్ పాస్టర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ,ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపుతున్న చొరవను అభినందిస్తూ పాస్టర్లు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ బానోతు జ్యోతి కొండ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. సన్మానానికి స్పందించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో మరింతగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు,గ్రామ పెద్దలు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# నేషనల్ హైవేపై భద్రత లేకుండా పనులు

- **మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో ఆటలా.?**
- **భద్రతా ప్రమాణాలు పాటించని అధికారులు**
- **కార్మికుల ప్రాణాలంటే లెక్కలేదా.?**
- **వారి ప్రాణాలకు భరోసా ఏది.?**
- **అధికారులే బాధ్యత తిసుకోవాలి**
- **వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**

**రాజేంద్రనగర్ మార్చి 11 డిడి 9వార్త**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో నేషనల్ హైవేపై ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పనులు చేయించడం ప్రమాదకరమని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో ఆటలాడొద్దని హెచ్చరించారు. భద్రతా ప్రమాణాలు పాటించని అధికారులకు కార్మికుల ప్రాణాలంటే లెక్కలేదా.? అని ఆయన అధికారులను ప్రశ్నించారు.వారి ప్రాణాలకు భరోసా ఏది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా కార్మికులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోతే అధికారులే పూర్తి బాధ్యత తిసుకోవాలని అన్నారు. ఇటీవల మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులపైకి వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో ఇద్దరు కార్మికులు గాయపడగా, ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.నేషనల్ హైవేపై వాహనాలు గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న నేపథ్యంలో భద్రత లేకుండా కార్మికులను పనులకు పంపడం ప్రాణాపాయమని ఆయన హెచ్చరించారు. సెంటర్ డివైడర్లలో పారిశుధ్య పనులను స్వీపింగ్ మిషన్లతో చేయించాలని, కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.





# ఆశన్న ఆత్మీయ పలకరింపు

- **సంతోషంలో మునిగి తేలిన గ్రామస్తులు**
- **మంచి వైపు నిస్వార్థంగా పనిచేస్తా**
- **మాజీ మావోయిస్టు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మాజీ మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న ఎట్టకేలకు బుధవారం సాయంత్రం తన స్వగ్రామానికి చేరుకున్నాడు. లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో తాను పుట్టి పెరిగిన ఇంటి స్థలం వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులతో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆశన్న వస్తున్నాడనే సమాచారంతో గ్రామస్తులు పనులకు వెళ్లకుండా ఆయన రాక కొరకు సాయంత్రం వరకు ఎదురు చూశారు. గ్రామంలోని ప్రజలను ప్రతి ఒక్కరిని పలకరించి తన ఆత్మీయతను చాటుకున్నారు. అలాగే గ్రామస్తులు కూడా ఆశన్న తల్లి, సోదరి లను కూడా మందలించి వారి యొక్క క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరము గ్రామంలోని మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు ఇంటి ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆశ్రమం మాట్లాడుతూ మంచి వైపు నిస్వార్థంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజలు కూడా నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కొరకు పనిచేయాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీలో ఏర్పడ్డ వివిధ కారణాల వల్ల జనజీవన స్రవంతిలోకి రావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ విశ్లేషకులు, తెలంగాణ సాధకులు, జల కమిటీ మాజీ చైర్మన్ విరమళ్ల ప్రకాష్ రావు, సింగిల్విండో రిటైర్డ్ సీఈఓ బండి విజయభాస్కరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అడవి బాట వీడి...
## అమ్మ ఒడికి చేరి...

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడి లొంగుబాటు నేడు స్వగ్రామానికి రావక

45 ఏళ్ల అజ్ఞాతానికి ముగింపు.. సొంత గూటికి మావోయిస్ట్ అగ్రనేత ఆశన్న

నర్సింగాపూర్ లో పండుగ వాతావరణం.. నాలుగు దశాబ్దాల తర్వాత ఊరి పొలిమేరల్లోకి కొడుకు! అడవి బాట వీడి.. అమ్మ ఒడికి! గన్ వదిలి.. జనం బాట పట్టి ! నర్సింగాపూర్ వాసి లొంగు బాటుతో సొంత ఊరికి పయనం. ములుగు జిల్లా: వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్‌లో ఉత్కంఠ.. 45 ఏళ్ల తర్వాత గ్రామానికి వస్తున్న మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు. సుదీర్ఘ ప్రస్థానం: సుమారు నాలుగున్నర దశాబ్దాల పాటు అజ్ఞాతంలో గడిపిన అగ్రనేత.. తక్కల్లపల్లి వాసు దేవా రావు అలియాస్ ఆశన్న నేడు కుటుంబ సభ్యుల చెంతకు. లొంగుబాటు: ప్రభుత్వం ముందు లొంగిపోయిన నేపథ్యంలో.. నేడు స్వగ్రామానికి చేరుకోనున్న మావోయిస్ట్ అగ్రనేత రాకతో నర్సింగాపూర్ గ్రామంలో భారీగా మోహరించిన పోలీసులు..

**అడుగడుగునా నిఘా.**

భావోద్వేగం: తమ ఊరి బిడ్డను చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న గ్రామస్థులు కుటుంబ సభ్యులు.

# కల్తీ అల్లం–వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు






- **ప్రమాదకర రసాయనాలతో తయారీ**
- **ప్రజల ప్రాణాలతో చెలగాటం**
- **భారీగా పదార్థాల స్వాధీనం**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**రాజేంద్రనగర్ మార్చి 11డిడి9 వార్త**

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ దందా వెలుగులోకి వచ్చింది. గడువు ముగిసిన పదార్థాలు,ప్రమాదకర రసాయనాలు ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో రెండు దుకాణాల నుంచి భారీ మొత్తంలో అల్లం వెల్లుల్లి తయారీకి ఉపయోగించే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సుభాన్ కాలనీ ఫేజ్-2 ప్రాంతంలో సెవెన్ కుక్స్ అనే షాప్ నిర్వహిస్తున్న మహమ్మద్ జియావుద్దీన్ (45) వద్ద తనిఖీలు నిర్వహించగా గడువు ముగిసిన అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీకి ఉపయోగిస్తున్న పదార్థాలు బయటపడ్డాయి. అక్కడ 12 చిన్న డ్రమ్ములలో సాస్ ప్యాకెట్లు,అలాగే సుమారు 510 కిలోల వివిధ లేబుల్స్‌తో ఉన్న పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే ప్రాంతంలో అర్జున్ ఎంటర్ ప్రైస్ సెస్ నిర్వహిస్తున్న మహమ్మద్ మజహర్ అలీ (47)వద్ద కూడా తనిఖీలు చేయగా 4 చిన్నడ్రమ్ములలో సాస్ ప్యాకెట్లు, 5 కిలోల ప్యాకెట్లు,బ్లాక్ గోల్డ్ స్పైసెస్ లేబుల్స్ ఇతర పదార్థాలు కలిపి సుమారు 165 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నారు.ఈ పదార్థాలను ప్రమాదరక రసాయనాలతో కలిపి పేస్ట్ తయారు చేసి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## జూనియర్ కళాశాల పరిసరాలను శుభ్రం చేయించిన సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

**బోనకల్,మార్చి11,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలోని జూనియర్ కళాశాల పరిసరాలను శుభ్రపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, మరియు ఉప సర్పంచ్ కొండను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కళాశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల ప్రతినిధులు, విద్యార్థులకు శుభ్రమైన వాతావరణంలో చదువుకునే అవకాశాన్ని కల్పించినందుకు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.తదుపరి సర్పంచ్ జ్యోతి కొండ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యాసంస్థల పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**గోవిందరావుపేట,మార్చి 11( డి డి 9 వార్త)**

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురు, కర్లపల్లి, లక్ష్మీపురం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం,వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పీ. గాంగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ లకావత్ జుమ్మిలాల్, ఉపసర్పంచ్ ఎట్టి వెంకటేష్, వార్డు సభ్యురాలు ఈక రజిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ లకావత్ జుమ్మిలాల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను శ్రద్ధగా రాసి, వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, స్కేల్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్ప్నర్లు సర్పంచ్ లకావత్ జుమ్మిలాల్, ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యురాలు ఈక




రజిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మానుపాటి సాంబయ్య, సీనియర్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, తేజ్య, పెనక వెంకటేశ్వర్లు, గుంట సమ్మయ్య, వసంత, సంగులాల్ సమ్మయ్య, మల్లయ్య గోవర్ధన్, కబ్బాక వెంకటేశ్వర్లు, రామాంజనేయ, ఎట్టి నర్సయ్య తదితర ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ జజ్జరి దయానందరావు పాల్గొన్నారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

**అశ్వరావుపేట:మార్చి 11(డిడి 9వార్త)**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపుల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయడం ద్వారా జబ్బులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం తగిన సలహాలు అవసరమైన మందులు ఇవ్వడంతో పాటు తీవ్రత ఎక్కువ ఉన్న కేసులను పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి అవగాహన కల్పించడం గర్భిణీలు చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య వివరాలు పరిశీలించి తగిన వైద్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఉచిత క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు ఈ క్రమంలో సమయానికి వైద్యులు అందుబాటులో లేనందున ఆగ్రహం వ్యక్తం చేసి విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి , ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు , మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు , కక్కిరాల రమేష్ , టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు , చిన్నశెట్టి యుగంధర్ , పగడాల రాంబాబు , అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ , వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లాకు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన "సందీప్ కుమార్ ఝా" గారికి శుభాకాంక్షలు తెలిపిమాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి మార్చి 11(డిడి 9 వార్త)**

జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన కలెక్టర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలోనీ పలు సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకు రాగానే వారు సానుకూలంగా స్పందించినారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అంకితభవంతో పనిచేయాలని కోరారు ప్రభుత్వ పథకాలలో గోల్మాల్ జరుగుతున్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు పంచాయతీ కార్యదర్శుల అక్రమ బదిలీలను రద్దు చేయాలని అన్నారు ప్రజా సమస్యల విషయంలో స్పష్టమైన దృక్పథం ప్రభుత్వ పథకాల అమలులో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు పాలకుర్తి నియోజకవర్గం లో నాలుగు గ్రామ పంచాయతీలో, రీకౌంటింగ్ ఏర్పాటు చేయాలి తెలిపారు EGS సెంట్రల్ గవర్నమెంట్ పనుల్లో,కూడా రాజకీయాలు చేస్తున్నారని కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా, మండల, నూతన సర్పంచులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు





## శ్రీ రక్షా హాస్పటల్ వారి ఆరోగ్య యాత్రను జయప్రదం చేయండి

**బోనకల్,మార్చి11,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రముఖ శ్రీ రక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తారీకు నుండి ఆరోగ్య యాత్రను ప్రారంభిస్తున్నట్లు శ్రీ రక్షా హాస్పిటల్ యజమాని గోంగూర వెంకటేశ్వర్లు తెలియజేశారు.

14 వ తారీకు ఉదయం 7గంటలకు బోనకల్ మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం ముష్టికుంట గ్రామంలో ఈ ఆరోగ్య యాత్రలో రోగులకు బిపి, షుగర్, కిడ్నీ, లివర్, గ్యాస్ట్రో సంబంధించిన వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించి రోగులకు ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయబడునని శ్రీ రక్షా హాస్పిటల్ తరఫున బుధవారం బోనకల్ వచ్చిన ఆత్మకూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, దొంతు రాధాకృష్ణ తెలియజేశారు.బోనకల్ వస్తున్న ఈ ఆరోగ్య యాత్రకు తమ సహకారాన్ని అందించి జయప్రదం చేయాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, బానోతు కొండాని కోరారు.ఈ సందర్భంగా వారు సర్పంచ్ ఉప సర్పంచ్లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్,వార్డు నెంబర్లు జరపల లావణ్య,ఎస్.కె మీరా,మరీద్ శేషు,9వ వార్డు ఇంచార్జ్ జరపల శివకృష్ణ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన ఆర్అండ్ బి జేఈ శ్రీకాంత్

- **పూర్తి నిధులు వచ్చే వరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలనీ సూచన**
- **డ్రైనేజీ వ్యవస్థ గురించి పూర్తి వివరాలను తెలియజేసిన ఉపసర్పంచ్ బానోతు కొండ**

**బోనకల్,మార్చి11,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆర్ అండ్ బి శాఖ జూనియర్ ఇంజనీర్ శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు.ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని తెలిపారు.పూర్తి నిధులు విడుదల అయ్యే వరకు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిర్వహించాలని పంచాయతీ పాలకవర్గాన్ని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ డ్రైనేజీ పనుల పరిస్థితి గురించి దగ్గరుండి వివరించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని కొండ తెలిపారు.డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే బోనకల్ మండల కేంద్రంలో వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలు,దుర్వాసన తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు!

- **విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితరాణా సూచన**

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్టికెట్లు పొందొచ్చు.

విద్యార్థులు భయపడకుండా ఆత్మ విశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు.

ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్టికెట్లపై క్యూఆర్ కోడ్ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్గా ఓపెన్ అవుతుంది.



పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# పట్టపగలే మట్టి మాఫియా అరాచకం

- **నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి11):::**

కేశంపేట మండల పరిధిలోని పోల్కోనిగుట్ట తండా గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 32 లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. పట్టపగలే యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**భారీ యంత్రాలతో తవ్వకాలు**

గత కొన్ని రోజులుగా పోల్కోనిగుట్ట తండా పరిసరాల్లో రెండు పెద్ద ఇటాచి (Hitachi) యంత్రాలతో భూమిని తవ్వుతూ, పెద్ద సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా TS07UL0019 అనే నంబర్ గల వాహనంతో పాటు మరికొన్ని భారీ వాహనాలు నిరంతరం మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం.

**అధికారులు ఏం చేస్తున్నారు?**

"మా కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతోందా? లేక వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**గ్రామస్తుల ఆవేదన:**




"భారీ వాహనాల రాకపోకలతో రహదారులు ధ్వంసమవడమే కాకుండా, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలి."

**తక్షణ చర్యలు అవసరం**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని కోరుతున్నారు.

## కట్టు మల్లారం పోడు భూముల బాధితులకు మండల

# బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది..

**మణుగూరు. మార్చి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలో గల కట్టు మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో పేద గిరిజనుల పోడు భూమి పట్టాల విషయంలో ఎవరైనా కలగజేసుకొని వారికి ఏమైనా ఇబ్బందులు కలిగించాలని చూస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు అన్నారు.బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు పేద గిరిజనులకు ప్రప్రదంగా పోడు పట్టాలు ఇచ్చి వారిని అన్ని రకాలుగా ఆదుకున్నటువంటి పరిస్థితులు ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. కానీ కొంతమంది ఇప్పుడు కావాలి అని అమాయక గిరిజన కుటుంబాలలో పోడు భూముల పట్టాల పేరుతో గొడవలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు.

ఎవరైనా అమాయకులైన పేద గిరిజనులకు సహాయం చేయాలని ఉంటే చాతనైతే పట్టాలు రానటువంటి గిరిజనులకు పట్టాలు ఇప్పించాలి తప్ప ఏదైనా వారికి ఉన్నటువంటి 10 కుంటలు, 20 కుంటల భూముల విషయాలలో తలదూర్చి గందరగోళాన్ని సృష్టించి వారి జీవితాలను అయోమయంలో పడేస్తే చూస్తూ ఊరుకోమన్నారు కట్టు మల్లారం పోడు భూమి సాగుదారులకు ఎప్పుడు మణుగూరు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఇలాంటి వింత పోకడలు పోయే వారికి రానున్న రోజుల్లో కాలమే గట్టిగా సమాధానం చెబుతుంది అన్నారు

